క్లుప్తంగా

రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన రాజరాజేశ్వరిదేవి

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పాలంకరణ పలు పూజలు చేశారు. శివుడికి పూలతో అభిషేకం, పంచామృతాభిషేకంతో పాటు పలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన రోజు శుక్రవారం కావడంతో ఉదయం శివగంగ రాజరాజేశ్వర ఆలయానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చన, దీపాలు వెలిగించారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లె కుమార్, డైరెక్టర్లు, ఆలయ ప్రధాన పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

ట్రెడిషనల్ డేలో విద్యార్థుల మధ్య వివాదం

మీర్‌పేట: మీర్‌పేట టీకేఆర్ కళాశాల ట్రెడిషనల్ డే (సాంప్రదాయ దినోత్సవం) సందర్భంగా గురువారం రాత్రి ఉద్రిక్తత చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. కళాశాల ట్రెడిషనల్‌డే వేడుకల్లో భాగంగా మొదటిరోజు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో కళాశాల సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి అనుమతించలేదు. దీంతో కళాశాల సిబ్బంది, విద్యార్థుల మధ్య మాటమాట పెరిగి గొడవకు దారితీయడంతో అక్కడే ఉన్న ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తుండగా గమనించిన సిబ్బంది సెల్‌ఫోన్‌ను లాక్కున్నాడు. దీంతో గొడవ పెద్దది అవుతుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురిని సముదాయించి పంపించారు.

న్యూ మాస్టర్‌మైండ్ విద్యార్థులకు సన్మానం



మాస్టర్‌మైండ్ విద్యార్థులతో మేయర్, యాజమాన్యం

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ న్యూ మాస్టర్‌మైండ్ విద్యార్థులను యాజమాన్యం శుక్రవారం సన్మానించింది. రాష్ట్ర ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వారిని ప్రోత్సహించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల విద్యార్థులు 2, 3, 4, 8, 10 ర్యాంకులు సాధించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి ముఖ్యులుగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపకులు, యాజమాన్యం సమష్టి కృషి వల్లే ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులు మరింత లక్ష్యంతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశానికి కీర్తి తీసుకరావాలన్నారు. అనంతరం విద్యార్థులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానదర్శిని సెక్రటరీ రమేశ్, కళాశాల చైర్మన్ డాక్టర్ జగన్మోహన్‌రావు, కార్యదర్శి రమావత్ పాండు, మేనేజ్‌మెంట్ సభ్యుడు ఎన్.నాగేంద్ర, లక్‌పతి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయిస్తున్న అధికారులు

పహాడీషరీఫ్: చెరువులో అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని నీటి పారుదల శాఖ అధికారులు శుక్రవారం కూల్చివేయించారు. వివరాలు ఇలా ఉన్నాయి..జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయం దిగువన ఉన్న తాళ్లకుంటలో కొందరు వ్యక్తులు కుంట భూమిలో గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న నీటి పారుదల శాఖ ఏఈఈ గంగరాజు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నడుమ నిర్మాణాన్ని కూల్చివేయించారు. చెరువులు, శిఖం భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

వీధి కుక్కలు కరిచేస్తున్నాయ్!



- దాడులు పెరిగాయి, బాధితులు ఎక్కువే
- ఆందోళనలో బాలాపూర్ వాసులు
- నాలుగు నెలల్లో 500లకు పైగా కేసుల నమోదు
- కుటుంబ నియంత్రణ చేసినా ఫలితం లేదు



త్రివేణినగర్ వీధిలో గాయపడ్డ చిన్నారి



దాడిలో గాయాలను చూపిస్తున్న వృద్ధుడు

మీర్‌పేట: రోజురోజుకు కుక్క కాటు దాడులు పెరగడంతో పాటు బాధితుల సంఖ్య కూడా పెరుగుతున్నాయి. బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వీధికుక్కలు చిన్నారులు, వృద్ధులపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. మీర్‌పేట కార్పొరేషన్‌తో పాటు బడంగ్‌పేట, జల్‌పల్లి ప్రాంతాల్లోనూ వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. దీంతో రోజుకు కనీసం 10 మంది వరకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ కోసం ఆసుపత్రికి క్యూ కడుతున్నట్లు బాలాపూర్ పట్టణ ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

పెరిగిన బాధితులు

బాలాపూర్ మండల పరిధిలో గత నాలుగు నెలల్లో 521 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. జనవరిలో అత్యధికంగా 188, ఫిబ్రవరిలో 103, మార్చిలో 109, ఏప్రిల్‌లో 121 మంది కుక్కకాటు గురయ్యారు. ఈ సంఖ్య వైద్యసిబ్బందికి, అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. రోజురోజుకు బాధితులు పెరిగిపోతున్నారని, ఆసుపత్రికి వచ్చే వారికి నాలుగు దశల్లో యాంటీ రేబీస్ వ్యాక్సిన్‌తో పాటు టీటీ కూడా ఇస్తున్నామని ఆసుపత్రి సిబ్బంది వివరిస్తున్నారు. అధిక రక్తస్రావం అయిన వారిని నారాయణగూడ ఫీవర్ ఆసుపత్రికి తరలిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు.

ఫలించని ఆపరేషన్లు

మీర్‌పేట ప్రాంతంలో పెరిగిపోతున్న వీధికుక్కల సంఖ్యను నియంత్రించేందుకు గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఇందుకోసం మీర్‌పేట పెద్దచెరువు శ్మశాన వాటిక వద్ద ప్రత్యేకంగా కుక్కల కోసం ఇనుప కంచె బోన్‌లు సైతం ఏర్పాటు చేసి అక్కడే ఆపరేషన్‌లు నిర్వహించేవారు. ఈ ప్రక్రియ దాదాపు మూడు నెలల పాటు జరిగింది. అయినా పెద్దగా ఫలితం లేకుండా పోయిందని, ఆపరేషన్ల పేరిట ఇతర ప్రాంతాల నుంచి కూడా కుక్కలను తీసుకొచ్చి తరువాత అక్కడే వదిలేసేవారని వైద్య సిబ్బంది చెబుతున్నారు. ఆపరేషన్లు చేయడంతో ఫలితం లేకపోగా వాటి సంఖ్య విపరీతంగా పెరిగడంతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు, బాధితులు పేర్కొన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో పిల్లలు సాయంత్రం వేళల్లో బయట ఆడుకుంటారని, గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు ఎక్కడి నుంచి వచ్చి దాడి చేస్తాయోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

శాశ్వత చర్యలు చేపట్టాలి



మీర్‌పేట ప్రాంతంలో వీధి కుక్కల బెడద నివారించేందుకు అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలి. నాలుగు రోజుల క్రితం త్రివేణినగర్‌లో రెండ్రోజుల వ్యవధిలో 14 మందిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా బ్లూక్రాస్ సొసైటీ వారు నామమాత్రంగా ఒక్క రోజు వచ్చి నాలుగు కుక్కలను పట్టుకెళ్లారు. గతంలో కుక్కలను తగ్గించేందుకు ఆపరేషన్లు చేసినప్పటికీ 95 శాతం ఫెయిల్ అయ్యాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుక్కలన్నింటినీ ఇక్కడి నుంచి తరలించాలి.

– ఎం.కరుణానిధి, కార్పొరేటర్, మీర్‌పేట



తిమ్మాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రంజిత్‌రెడ్డిని గెలిపించండి

కందుకూరు: భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షించబడాలంటే కాంగ్రెస్ బలపరిచిన ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు వట్నాల ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పరిపాలనలోనే దేశంలో సంక్షేమ పాలన సాధ్యమవుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు దంతోజు నర్సింహాచారి, మాజీ యూత్ అధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ కృష్ణరాంభూపాల్‌రెడ్డి, మంద సాయిలు, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కె.సదానంద్‌గౌడ్, బాన లక్ష్మణ్, ఎస్ వీరారెడ్డి, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, జాపాల క్రిష్ణయ్య, సన్నిళ్ల నర్సింహా, ప్రశాంత్‌రెడ్డి, అండేకార్ ఉదయ్‌కిరణ్, పారేష్, జి.జంగమ్మ, యు.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి కృషి

మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జామ మసీదులో ఆమె ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ నిరంతరం పని చేస్తుందన్నారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కూడా రద్దు చేసేదిశగా బీజేపీ పనిచేస్తుందని విమర్శించారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్, వత్తుల రఘుపతి, కూన యాదయ్య, లాజర్, అజం, షఫీ, రాములు, పరమేశ్, నర్సింహా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం: కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమని సీనియర్ నాయకుడు అంధ్యా నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కేసీ తండాలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు తొలగిస్తారన్నారు.

తుమ్మలూరులో...

తుమ్మలూరు, సిరిగిరిపురం, గంగారం గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే వృథా అవుతుందన్నారు. కాంగ్రెస్‌తోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి, అమనగంటి ప్రశాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.



కందుకూరు: కేఎల్ఆర్ సమక్షంలో చేరుతున్న ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేట బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేటకు చెందిన పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన ఆకులమైలారం మాజీ సర్పంచ్ గొరిగె కలమ్మరాజు, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల రాంరెడ్డి, మాజీ వార్డు సభ్యులు అచ్చన మల్లేశ్, ఎడ్ల అమరేందర్‌రెడ్డి, పోల్కంపల్లి కృష్ణ, బూసిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శివారెడ్డి, రాజేందర్ రెడ్డి, సుకుమార్‌రెడ్డి, మీర్‌ఖాన్‌పేటకు చెందిన బూచిరెడ్డి సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సరికొండ మల్లేశ్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఎస్ కృష్ణనాయక్, అండేకార్ సురేందర్, గౌర శ్రీశైలం, రావుల జంగయ్య, గుర్రం యాదగిరి, రావుల సురేశ్, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, అనేగౌని పాండుగౌడ్, సురసాని వీరారెడ్డి, కె.విష్ణువర్ధన్ రెడ్డి, టి వినోద్‌చారి, లోకేందర్‌రెడ్డి, వి రజనీకాంత్ పాల్గొన్నారు.

ముచ్చర్లలో మాజీ సర్పంచ్...

ముచ్చర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ ఇంజమూరి రాంచంద్రారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి వేం నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పులిమామిడి నుంచి..

పులిమామిడి నుంచి బీఆర్ఎస్ నాయకులు పాపగళ్ల మహేశ్, అల్వాల అరుణ్, ఒత్తుల రంజిత్, అల్వాల భిక్షపతి, పాపగళ్ల కృష్ణ, వెంకటయ్య, ఒత్తుల యాదగిరి, నేదునూరు మాజీ సర్పంచ్ పి.యాదిరెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఎస్ కృష్ణనాయక్, బుక్క పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్

పహాడీషరీఫ్: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జల్‌పల్లి మున్సిపాలిటీలో రోజుకో నాయకుడు బీఆర్ఎస్‌ని వీడుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్‌కి చెందిన కౌన్సిలర్లు ఒక్కొక్కరుగా పార్టీకి దూరమవుతున్నారు. తాజాగా శ్రీరాం కాలనీకి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ శుక్రవారం తన అనుచరులు శ్రీకాంత్, సుధాకర్, డాక్టర్ శ్రీకాంత్, జె.మల్లేశ్, హనుమంత్, నర్సింహా, వెంకటేశ్, మనోజ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు.

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యం

- కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి
- జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



బడంగ్‌పేట్: 30వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి

బడంగ్‌పేట్: చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బడంగ్‌పేట 30 డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భీమిడి స్వప్న జంగారెడ్డి ఆధ్వర్యంలో 32, 30, 23 డివిజన్లో ఇంటింటికి తిరిగి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీసీ బిడ్డ కాసానిని గెలిపిస్తే చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారన్నారు. బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచిన అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. కాసాని గెలుపునకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గుర్రం ప్రసన్న వెంకట్‌రెడ్డి, గౌర సాయి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చిత్రం సాయి, బాబు, డానియెల్, నరేందర్‌రెడ్డి, సురేశ్, నర్రిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో..

2వ డివిజన్‌లోని అల్మాస్‌గూడలో బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. అంబానీ, ఆదానీ, బడా బాబులకు దేశ సంపదను దోచి పెడుతున్న బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. అలాగే అమలు కాని గ్యారంటీలతో ప్రజలను, మహిళలను, రైతులను మోసపూరిత హామీలు గుప్పిస్తున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దని రాంరెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల కృష్ణ, బోయపల్లి శేఖర్‌రెడ్డి, రామిడి తుఫాన్ రెడ్డి, చప్పిడి కొండల్‌రెడ్డి, కొంతం రోహిత్‌రెడ్డి, మురళీ, రాంరెడ్డి, గణేశ్, దర్శన్, కుమార్ పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి కోరారు. శుక్రవారం కందుకూరు, కొత్తగూడ, జైత్వారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి రాగానే విస్మరించారన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కాకి రాములు, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సామ ప్రకాశ్‌రెడ్డి, ఎస్.పాండురంగారెడ్డి, సామ మహేందర్‌రెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, టి.హన్మంత్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, రామకృష్ణ, తేజనాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సప్పిడి లావణ్య, రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, సురేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులు, మళ్లీ పార్లమెంటు ఎన్నికల కోసం మాయమాటలు చెబుతున్నారని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ పేర్కొన్నారు. శుక్రవారం సరూర్ నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేసే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుంటామన్నారు. బీజేపీ దేవుడి పేరుపై రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ దర్పల్లి అశోక్, ఋషి గుప్తా, సుధామా, ఇస్మాయిల్, జహీర్, ఉషా రాణి, సుధ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: క్రీడల్లో రాణిస్తే విద్యార్థులు, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేయకుండా తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో పోలీసు, ఆర్మీతో పాటు పలు రంగాల్లో సులువుగా ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందన్నారు. క్రీడలు ఆయా ప్రాంతాలకు చెందిన యువకుల మధ్య స్నేహ భావం పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం తన సొంత ఖర్చులతో క్రీడాకారులకు టీ షర్టులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పద్మారావు, సత్తయ్య, రాజు, దయానంద్ గుప్తా, రవినాయక్, మోడి దర్శన్, మల్లేశ్, నర్సింహ్మ, సిద్ధు, సదానంద్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో

ఇబ్రహీంపట్నం: వినోభానగర్‌లోని సాధన కుటీర్‌లో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు శుక్రవారం స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసిస్తూ కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తోన్న 150 మంది విద్యార్థులకు జీఎస్ఎఫ్ ప్రత్యేక శిక్షణను ఇస్తుంది. ఈ సందర్భంగా వారికి ప్ర త్యేక డ్రెస్‌లను, షూస్‌ను అందజేశారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక ఏసీపీ కేపీవీ రాజు, సుర సాని ట్రస్టుకు చెందిన రవీందర్ రెడ్డి, వీఎంఎఫ్‌కు చెందిన బుచ్చయ్య, జ్ఞాన సరస్వతీ ఫౌండే షన్ వ్యవస్థాపకుడు సదా వెంకట్ పాల్గొన్నారు.

అనాథ విద్యార్థి గృహానికి సేవా ధార్మిక్ అవార్డు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కే పురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహానికి లతా రాజా ఫౌండేషన్ వారు సేవా ధార్మిక్ అవార్డుకు ఎంపిక చేశారు. అనాథ, నిరుపేద విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యం కల్పించి వారికి పాఠశాల నుంచి ఉన్నత చదువులు వరకూ చెప్పించి డాక్టర్లు, ఇంజినీర్లు, పోలీసు అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులుగా సమాజంలో ఉన్నత స్థానాలు పొందేందుకు సహకరిస్తున్నందుకు అనాథ విద్యార్థి గృహాన్ని సేవా ధార్మిక్ అవార్డుకు ఎంపిక చేశామని లతా రాజా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేకే రాజా శుక్రవారం ప్రకటించారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు (కిలో.. రూపాయల్లో)... టమాటా 19, వంకాయ 23, బెండ 35, పచ్చిమిర్చి 45, కాకర 32, బీర 35, క్యాబేజీ 16, ఫ్రెంచి బీన్స్ 95, క్యారెట్ 35, దొండ 28, చిక్కుడు 45, గోకర 28, బీట్‌రూట్ 19, క్యాప్సికం 55, ఆలు 33, దోస 15, సొర 9, పొట్ల 18, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 40. శనివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా కన్నా మహేశ



మన్సూరాబాద్: కాంగ్రెస్ సికింద్రాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా మన్సూరాబాద్ డివిజన్ సహారాస్టేట్స్ కాలనీకి చెందిన కన్నా మహేష్‌కుమార్‌ను నియ మిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, సీఎం రేంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కన్నా మహేష్ మన్సూరాబాద్‌లో మాట్లాడుతూ,గత అసెంబ్లీ ఎ న్నికల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో తాను భాగస్వామి అయినందున సికింద్రాబాద్ అసెంబ్లీకి కో ఆర్డినేటర్‌గా నియమించారన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ రేణుక చౌదరి, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు

సీఐ పవన్‌కుమార్‌రెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ పవన్‌కుమార్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో దోహదపడతాయని మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో విజయ్‌తాగూర్ గార్డెన్ ప్రొపరేటర్ సతీష్‌కుమార్ తన ఫంక్షన్ హాల్ ఎదుట కూల్ వాటర్‌తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సిఐ పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో దప్పిక తీర్చడం అభినందనీయమన్నారు. రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరగాయని చెప్పారు. ఎండల తాకిడికి ప్రజలకు చల్లటి మంచినీరు దప్పిక తీరుస్తాయన్నారు. చిలుకూరు బాలాజీకి వెళ్లే రహదారికి దగ్గరగా ఉండడంతో భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విజయ్‌తాగూర్ మేనేజర్ రాకేశ్, యువకులు పాల్గొన్నారు.